# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 9 | మార్చి | 2025 | పేజీలు: 3



## పేకాడుతున్న నలుగురుపై కేసు నమోదు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (మాచారెడ్డి) మార్చి 8. మాచారెడ్డి మండల కేంద్రం ఘన్పూర్ శివారులోని నలుగురు వ్యక్తులు డబ్బులు పెట్టి మూడుముక్కల పేకాట ఆడుతుండగా మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ సమాచారం అందుకొని వారిని పట్టుకుని వారి వద్ద నుండి మూడు బైకులను నాలుగు మొబైల్ లను మరియు 2020 రూపాయలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారని తెలిపినారు.

## ఆడపిల్ల పెదవి మీద దరహాసం

# మెరిసేది ఎప్పుడో?





అంతర్జాతీయ మహిళా దినోత్సవం
సాధికారత దిశలో మహిళలు
మార్చ్ 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవంపై ప్రజా జ్యోతి దినపత్రిక ప్రత్యేక కథనం

**రామారెడ్డి మార్చ్ 8 (ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ మార్చి 8. నిజానికి ఇది శ్రామిక వనితలకు సంబంధించింది. శారీరకంగా, మానసికంగా ఏదైనా శ్రమే. ఆ రీత్యా చూసినప్పుడు దీనికి శతాధిక సంవత్సరాల ఘన చరిత్ర ఉంది. మహిళకైనా పురుషులకైనా చైతన్య దృక్పథం హక్కుల అవగాహన ప్రధానం. ఈ రెండు ఉన్నప్పుడే ఇంటా బయట గెలుపు సాధ్యం అవుతుంది. తాను జాగృతమై తోటి వారిని చైతన్యపరిచినప్పుడే ముందడుగు. ఎదుటి వ్యక్తి హక్కులకు భంగం కలిగించకుండా తన హక్కుల్ని తాను కోల్పోకుండా మెలిగినప్పుడే పురోగతి. వీటిని సమన్వయం చేసుకోవడంలోనే మహిళా శక్తి దాగుంది. రాజకీయ, స్వతంత్ర, ఆర్థిక సమానత, నిస్వార్థ ప్రభుత, జాతీయత ఉంటేనే దేశం రాణిస్తుంది. లేకుంటే దుర్భలమై క్షీణిస్తుంది. ఇప్పటికిప్పుడు మనకు కావాల్సింది, మనమంతా కోరుకో వలసింది ఇంకా చర్చల్ని కాదు. ఇంకా ఎంతో ఆచరణని మాటల మూటలు కట్టిపెట్టి చేతలు మొదలు పెడితేనే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి సార్ధకత.

### కెప్టెన్ లక్ష్మీ సెహగల్ తో మొదలైన శ్రామిక సంఘం

వనితల జాగృతికి భారత్ లో మూల కేంద్రం గుజరాత్. అక్కడే కెప్టెన్ లక్ష్మీ సెహగల్ మరికొందరు నేతలుగా శ్రామిక సంఘం మొదలైంది. అటు తర్వాత పని పరిస్థితులు ఎప్పటికప్పుడు మరింతగా మెరుగవుతూ వచ్చాయి.
అంతకుముందు ఎప్పుడో రష్యన్ శ్రామిక


## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌పై కేసు నమోదు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (మాచారెడ్డి) మార్చి 8. శనివారం బండ రామేశ్వర్ పల్లి లో ఇసుక డంపు నుండి ఇసుకను జాన్డీర్ ట్రాక్టర్లో నింపుకొని అధిక ధరలకు అమ్ముకుందామని కాకుల గుట్ట తండకు వెళుతుండగా సాయంత్రం నాలుగున్నర గంటల ప్రాంతంలో అట్టి ట్రాక్టర్ను మాచారెడ్డి పోలీస్ సిబ్బంది పట్టుకుని పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపినారు.

## అడుగంటుతున్న భూగర్భ జలాలు

### ఆందోళనలో రైతులు



రాజంపేట మార్చి 8 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలంలో భూగర్భ జలాలు రోజురోజుకు క్షీణిస్తున్నాయి. దీని ప్రభావంతో బోర్లు ఎత్తిపోతున్నాయి, బావుల్లో నీరు అడుగంటిపోతుంది. సాగు కష్టాల్లో పడిపోతున్న రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. నిన్న మొన్నటి వరకు దేవుని చెరువు, ఊర చెరువులో నీటి నిల్వలు కనిపించాయి. కానీ, ప్రస్తుతం అవి పూర్తిగా ఎండిపోవడంతో భూగర్భజలాలు మరింత దిగజారాయి. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు రైతులు తిరిగి బోర్లు వేయడం, ..మిగతా 2లో



## అడుగంటుతున్న భూగర్భ జలాలు

**మొదటి పేజీ తరువాయి...**

బావులను పూడికతీయడం వంటి చర్యలు చేపడుతున్నారు. అయితే, ఇవన్నీ అధిక వ్యయంతో కూడుకున్న పనులవడంతో ఆర్థికంగా రైతులకు భారం పెరుగుతోంది. పదేళ్ల తర్వాత మళ్లీ ఇదే సమస్య తలెత్తడం, కాంగ్రెస్ పాలనలో ఈ సమస్య మరింత తీవ్రమవ్వడంతో రైతుల్లో అసహనం వ్యక్తమవుతోంది. రాజంపేట మండలంలోని శివాయిపల్లి, పొందుర్తి, కొండాపూర్, ఎల్లారెడ్డిపల్లి, గుండారం, సిద్దాపూర్ గ్రామాల్లో భూగర్భ జలాలు తీవ్రంగా పడిపోతున్నాయి. 2023 ఫిబ్రవరిలో భూగర్భజలాలు 15.78 మీటర్ల లోతులో ఉండగా, 2024 ఫిబ్రవరిలో 14.68 మీటర్లకు పడిపోయాయి. 2025 ఫిబ్రవరిలో 13.59 మీటర్లలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. అంటే, గత రెండు సంవత్సరాల్లో 2.19 మీటర్ల నీటి మట్టం పడిపోవడం గమనార్హం. రాబోయే రెండు నెలల్లో భూగర్భ జలాలు మరింత తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. భూగర్భ జలాల పడిపోవడం వల్ల బోర్లు ఎండిపోతున్నాయి. రైతులు సాగును కొనసాగించలేని పరిస్థితి ఏర్పడింది. "మూడేళ్లలో ఈ పరిస్థితి మారకపోతే, సాగు ఎలా కొనసాగించగలం? తాము ఎలా బ్రతకాలి?" అంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈ సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## పురుగుల మందు సేవించి యువకుడు మృతి

**నాగిరెడ్డిపేట్, మార్చి8(ప్రజాజ్యోతి):** గుర్తుతెలియని పురుగుల మందు సేవించి ఆత్మహత్యానికి పాల్పడిన ఓ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నాగిరెడ్డిపేట్ తాండూరు గ్రామానికి చెందిన అచ్చన్న పల్లి సాయికృష్ణ(21) హైదరాబాదులో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం కొనసాగిస్తుండేవాడని.



గ్రామంలో జరుగుతున్న బోనాల పండుగకు గత నెల 19 తేదీన తన ఇంటికి వచ్చాడు పండుగ అనంతరం మృతుడి తల్లిదండ్రులు కొడుకును ఇన్ని రోజులుగా ఉద్యోగం చేస్తున్నావు,డబ్బులు ఏమి చేస్తున్నావు, నీవు ఏమైనా చెడు తిరుగుళ్ళు తిరుగుచున్నావా అని మందలించారు.ఈ విషయాన్ని మనసులో పెట్టుకొని గత నెల 21న ఉదయం అందాజా ఐదు గంటల ప్రాంతంలో ఇంట్లోనే ఏదో గుర్తు తెలియని గడ్డి మందు త్రాగి అపస్మారక స్థితిలో ఉండడం చూచి తల్లిదండ్రులు అతడిని చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సఅందించి అనంతరం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందించారు మెరుగైన చికిత్స కొరకు సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లామని ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులు సూచించడంతో శుక్రవారం మధ్యాహ్నం గాంధీ ఆసుపత్రికి తరలించగా మధ్యాహ్నం మూడు గంటల 32 నిమిషాలకు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతుడు సాయి కృష్ణ మృతదేహమును గ్రామానికి చెందిన యువకులు అంబులెన్స్ ముందు ద్విచక్ర వాహనాలతో బైక్ ర్యాలీ నిర్వహించి అంత్యక్రియలో పాల్గొన్నారు.తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.

# ఆడపిల్ల పెదవి మీద దరహాసం మెరిసేది ఎప్పుడో?

**మొదటి పేజీ తరువాయి...**

మహిళల ఆందోళన రాజ్యాధికారాన్ని ఓడించింది. తదుపరి ప్రభుత్వం ఓటు హక్కును అనుమతించింది. మహిళలు పోరు పతాక చేపట్టిన తేదీ అలనాటి గణన ప్రకారం మార్చి 8 కాబట్టే అది అంతర్జాతీయత మహిళ దినోత్సవం గా సంతరించుకుంది. అప్పటి నుంచి మన దేశంలోనూ నిర్వహణ జరుగుతున్నది. గత పాతికెళ్ళను తెరచి చూస్తే ఏటా ఒక ప్రచారంశాన్ని ఐక్యరాజ్యసమితి ప్రకటిస్తూ వస్తుంది. ప్రస్తుత అంశం లింగ సమానత్వం పాశ్చ వైద్యంలో సుశిక్షణ అందుకున్న తొలి భారతీయ వనితారత్నం ఆనంది భాయ్ అమెరికాకు మొదటగా ప్రయాణం చేసిన మహిళా మని తానే. మొట్టమొదటి ఆటో రిక్షా సారథిగా పేరొందిన మరొక భారతీయురాలు షీలా. అంగవైకల్యం ఉన్నప్పటికీ ఆత్మవిశ్వాసంతో ప్రథమంగా అత్యున్నత ఎవరెస్టు శిఖరాన్ని ఆలోచించిన పర్వతారోహకురాలు అరుణిమ. మౌడలింగ్ రంగానికి తలమానికంగా నిలిచారు రీటా. భారత ఆసియా క్రీడాకారిణిగాను చరిత్ర సృష్టించారు ఆర్తి. టెస్ట్ క్రికెట్లో తొలిసారి డబుల్ సంచరి చేసిన క్రీడా రమణి క్రికెటర్ మిథాలీ రాజ్. మొదటగా అంతరిక్షానికి చేరుకున్న భారతీయ సాహసి కల్పనా చావ్లా. తొలి మహిళ పోలీస్ అధికారినిగా రికార్డు నెలకొల్పిన కిరణ్ బేడీ. భారత వైమానిక దళానికి వన్నెతెచ్చిన పడతి అంజలి. వీరందరి స్ఫూర్తి నేపథ్యం మహిళా దినోత్సవానికి మరింత శోభనీచ్చింది,ఇస్తోంది.





### బాధ్యత మనందరిదీ

వనిత అనే పదం వయో విభాగానికి మితం కాదు. బాలిక, యువతి, మహిళా, వృద్ధురాలు అందరూ ఆ కోవవారే. ఇంట్లోని ఆడవారిని గమనించి, గుర్తించి, ఆదరించి, గౌరవించడం తెలిస్తే బయట కూడా అదే విధమైన ప్రవర్తన ఉంటుంది. బాధ్యతల నుంచి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, అధికార, అనధికారులు ఎవరూ తప్పించుకోలేరు. ఒక స్త్రీమూర్తి పట్ల ఏదైనా ప్రచారం జరిగిందంటే స్పందన అత్యంత తీవ్రంగా ఉండి తీరాల్సిందే. ఇలా జరుగుతుందని తెలియదు, మేం అనుకోలేదు అని అన్న వాల్లుంటే సరిపోదు. మాకు తెలిసినంతవరకు బాగానే ఉండేవాడు ఎందుకో ఇప్పుడిలా అని నిందితుడి బంధువులు, స్నేహితులు సన్నాయి నొక్కులు నొక్కితే కుదరదు. మాకు చాలా బాధగా ఉందని ప్రజాప్రతినిధులు, సంతాప సానుభూతులు తెలిపినంత మాత్రాన ఏది ఒరిగి పడదు. సామాజిక బహిష్కరణ, చట్టపరమైన కఠిన శిక్ష మహిళలను నేరగాళ్ళ నించి పరిరక్షిస్తాయి. ప్రసార సమాచార సాధనాలు పడికట్టు పదాలను వదులుకోవాలి. అభల నిర్భాగ్యురాలు పాపం ఆడపిల్ల వంటి ఊకదంపుడు ప్రయోగాలు ఎంత త్వరగా మానితే అంత మంచిది.

### స్త్రీ పూజింపబడిన చోటే మానవజాతి మనుగడ

యత్ర నార్యాస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవత" అని ఆర్యోక్తి. దీనికి అర్థం ఎక్కడ స్త్రీలు పూజలు అందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అని. కానీ దేవతగా కొలవాల్సిన స్త్రీ మూర్తి పైన అత్యాచార సంస్కృతి నేటి పరిస్థితుల్లో ఆందోళన కలిగిస్తుంది. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం. విద్యా, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారు. తాము ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు దీటుగా విజయాలు సాధిస్తున్నారు. కవి చెప్పినట్టుగా ప్రతి మగాడి విజయంలో స్త్రీ పాత్ర లేనిదే అతనికి మనుగడలేదు.

### ఆకాశంలో సగం ఆచరిస్తే సరి

సాధికారత గురించి మాట్లాదాని వారు లేరు. మహిళలు మీకు జోహార్లు అంటూ ఏటేటా కవితలల్లే వారికి కొదవలేదు. ఆకాశం అవకాశం నినాదాలు జోరు సరే సరి. టన్నులకొద్ది పద జ్ఞానం కన్నా ఎంతో కొంతైనా ఆచరించి చూపడం మిన్న. అది సహకారమైనప్పుడే ఆడపిల్ల పెదవి మీద దరహాసం మెరుస్తుంది. అంతేగాని ఇంటా బయట మాటలు చేతలు ఆమె కన్నీటికి కారణమైతే జాతికి నిష్కృతి ఉండదు. ప్రాంతీయం నుంచి అంతర్జాతీయ దాకా ఇంతే.

### స్త్రీ జాతికి స్వేచ్ఛ స్వాతంత్రం వచ్చిందా..?

ఆకాశంలో, అవకాశాల్లో సగం అన్నది నినాదంగా మిగలాల్సిందేనా? ఇది చెవికి ఇంపు కలిగించడమే తప్ప నేత్రానందం ప్రసాదించే అవకాశం లేదా? జనాభా లెక్కల ప్రకారం పురుషులతో పోలిస్తే మహిళల సంఖ్య తక్కువ అన్నది ప్రపంచ స్థితి.స్త్రీలు ప్రవేశించని రంగం లేదని నిపుణత కనబరచిన పనిలేదని పదేపదే చెప్పడం సరే. వారు నిలబడగలిగేలా చేస్తున్నామా? ఆత్మవిశ్వాసం కోల్పోకుండా చూస్తున్నామా? అన్నదే మనదేశంలో నాటికి నేటికీ ప్రశ్న. స్త్రీలు అంటే అప్పటికి ఇప్పటికీ చిన్నచూపే. విధి నిర్వహణ ప్రదేశాల్లో రక్షణ అంతంత మాత్రమే. శ్రమకు సరిపడా ప్రతిఫలం లభిస్తుందా అన్నది ఈనాటికి సందేహస్పదము. కాకుంటే గతంలో కంటే వర్తమానంలో ప్రశ్నించేతత్వం పెరిగింది. నిలదీసి నిగ్గదీసి నిలువునా కడిగిపారేసే ధీరత అలవాటుగా మారింది. ఆడవారిని కించపరిచే దుష్టశక్తుల పనిపట్టే తెగువ విస్తృతమవుతోంది. వీటన్నింటితో పాటు స్త్రీల పట్ల ఆలోచన ధోరణి ఇంకా మార్చుకోవలసిన అగత్యమైతే సమాజానికి చాలా ఉంది.

---

### లిటిల్ స్కాలర్స్ హైస్కూల్లో జిల్లా సివిల్ జడ్జ్

## నాగమణి రేడియో స్టేషన్‌ను సందర్శించారు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 8. తెలంగాణలోనే మొట్టమొదటి సారిగా విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చే తొలి విద్యాసంబంధిత రేడియో స్టేషన్‌ను ప్రారంభించినందుకు లిటిల్ స్కాలర్స్ యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థుల సృజనాత్మకతకు, ఆత్మవిశ్వాసానికి ఈ రేడియో ఒక మంచి వేదికగా మారిందని ఆమె ప్రశంసించారు. ఉమెన్స్ డే సందర్భంగా కొద్ది నిమిషాలు మా రేడియో జాకీతో ముచ్చటించి, తన అభిప్రాయాలను పంచుకున్నారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్, వాక్చాతుర్యం, మరియు సమాజసేవా భావాలను పెంపొందించే విధంగా ఇలాంటి వినూత్న కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.**



# బహుజన లెఫ్ట్ మహిళా సంఘం ఆధ్వర్యంలో

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 8.** కామారెడ్డి కేంద్రంలోని బిఎల్టియు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బహుజన  లెఫ్ట్ మహిళా సంఘం( బి ఎల్ ఎం ఎస్) కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రమ్మ పూలే చిత్రపటానికి బహుజన లెఫ్ట్ మహిళా సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గంగామని పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన లెఫ్ట్ మహిళా సంఘం(బి ఎల్ ఎం ఎస్) కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గంగమని మాట్లాడుతూ"మహిళలు విద్య ,ఉపాధి, ఆర్థిక ,రాజకీయ రంగాల్లో రాణిస్తున్నారని , కలెక్టర్లుగా, పోలీసులుగా, డాక్టర్లుగా, వ్యాపారవేత్తలుగా, రాజకీయ నాయకులు గా ఇలా ఎన్నో రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. ఈ మధ్యకాలంలో మహిళల పైన లైంగిక వేధింపులు, అత్యాచారాలు, ప్రేమ పేరుతో పరువు హత్యలు జరుగుతున్నాయని వీటికి వ్యతిరేకంగా బహుజన లెఫ్ట్ మహిళా సంఘం మహిళా సమస్యల పైన ఎల్లవేళలా పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల .స్వప్న, జిల్లా కార్యదర్శి ఆవుసుల. లక్ష్మి కిష్టమ్మ లో పాల్గొన్నారు.






## అంతర్రాష్ట్ర దొంగల ముఠా ఇరువురు అరెస్టు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 8.** కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో అంతర్రాష్ట్ర దొంగల ముఠా కి చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది. మహారాష్ట్ర, నాందేడ్ జిల్లా, నర్సి పట్టణానికి చెందిన షేక్ ఇమ్రాన్ ఇస్మాయిల్ మరియు షేక్ వాజిద్ అనే ఇద్దరు వ్యక్తులు గత రెండున్నర మూడు సంవత్సరాల నుండి కామారెడ్డి పట్టణంలో మరియు దేవనపల్లి ఏరియాలలో వివిధ ఇండ్లలో దొంగతనాలు చేస్తూ, దొంగతనం చేసిన సొత్తుని దెగ్లూర్ ఏరియా లో వ్యక్తులకు అమ్మినారని, దాదాపుగా 30-40 ఇండ్లలో తాళం పగలగొట్టి దొంగతనాలు చేసినట్టుగా ఒప్పుకున్నారు. శనివారం ఉదయం కామారెడ్డి కి దొంగతనం చేయు నిమిత్తమై వచ్చిన వీరిని, రైల్వే స్టేషన్ ఏరియా లో పట్టుకోవడం జరిగింది. దొంగతనం చేసిన ఆభరణముల రికవరీ, మిగతా వారి పై తదుపరి విచారణ అనంతరం చర్యలు తీసుకొనబడును.అని ఈ దొంగలని పట్టుకోవడం లో కామారెడ్డి సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ ఉస్మాన్, సిబ్బంది సురేందర్, రవి, గణపతి, శ్రవణ్, రాజేందర్, కిషన్ లు, పట్టణ సీఐ, రూరల్ సీఐ, రూరల్ ఎస్ఐ లు, సిబ్బంది కష్టపడి, ఆధారాలతో సహా పట్టుకోవడం జరిగింది. వీరిని జిల్లా ఎస్పీ,ఏఎస్పీ అభినందించడం జరిగింది.



## ఘనంగా గ్రామ దేవతలకు బోనాలు

**నాగిరెడ్డిపేట్,మార్చి8(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని వాడి గ్రామంలో శనివారం బోనాల పండుగను ఘనంగా  నిర్వహించారు.గ్రామ దేవతలైన  ముత్యాల పోచమ్మ,ఎల్లమ్మ తల్లికి గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనం ఎత్తుకొని ఆలయానికి వెల్లి బోనం సమర్పించారు.డప్పుచప్పుళ్లతో నృత్యాలు చేస్తూ ఘనంగా ఊరేగింపు చేసారు.గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ముత్యాల పోచమ్మ తల్లి,ఎల్లమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.



### బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 8.** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీజేపీ మహిళా మోర్చ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అరుణా తార మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాలలో పురుషులతో పాటు సమానంగా రాణిస్తున్నారని, వంట గది నుండి అంతరిక్షం వరకు ప్రతి పనిని మహిళలు సమర్ధవంతంగా నిర్వహించగలరని అన్నారు. గత 11 ఏళ్లుగా నరేంద్ర మోది గారి పాలనలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని చట్ట సభల్లో మహిళలకి 33 శాతం రిజర్వేషన్ కల్పించి పార్లమెంట్ లో చట్టం చేసిన ఘనత నరేంద్ర మోది గారిధి అని కొనియాడారు. సుకన్య సమృద్ధి యోజన, ఉజ్వల పథకం, లక్ పత్ దిది పథకం, భేటీ పడావో భేటీ బచావో, డ్రోన్ ధిది పథకం, ముద్ర యోజన ద్వారా మహిళలకు రుణాలులి ఇలా మహిళలకి ఎన్నో ప్రత్యేక పథకాలు కల్పించి ఆర్థికంగా మహిళలకి ఒక అన్నగా మోది గారు అండగా ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా ఉపాధ్యాయులను, మహిళా లాయర్ నీ, సామాజిక కార్యకర్తలను, వైద్యురాలిని సన్మానించడం జరిగింది.





### ఐఎంఎ ఆధ్వర్యంలో కెజిబివిలో

## ఉచిత వైద్య శిబిరం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 8.** అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) సందర్భంగా కామారెడ్డి లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భిక్కనూరు మండలం జంగంపల్లి వద్దగల కస్తూర్బా బాలికల రెసిడెన్షియల్ ( కేజీబీవీ) పాఠశాలలో ఉచిత  ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నుండి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ రాధా, జిల్లా కార్యదర్శి అరవింద్ కుమార్ గౌడ్, డాక్టర్ కృప, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ జిల్లా అధ్యక్షు రాలు డాక్టర్ రాధా, జిల్లా కార్యదర్శి అరవింద్ కుమార్ గౌడ్లు మాట్లాడుతూ మంచి విలువలను పెంపొందించుకోవాలని, భవిష్యత్తులో విజయం సాధించాలనే విశ్వాసాన్ని కలిగి ఉండాలని, భవిష్యత్తులో ఉన్నత స్థితిలో ఉండాలనేలా పెద్దగా కలలు కని వాటిని సాధించుకునే దిశగా విజయాలను సాధిస్తూ పోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో లో భాగంగా బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి రక్తహీనతను నివారించడానికి ఐరన్ రిచ్ ఫుడ్స్ యొక్క ప్రాముఖ్యత గురించి డాక్టర్ కృపా వివరించారు. ఈ  కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ హరిప్రియ, ఇంచార్జ్ హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

